www.rtiactindia.info
Mail ID : rtiactshpsindia@gmail.com,



**డా॥ బొమ్మరబోయిన కేశవులు,** M.Tech.,Ph.D.
**వ్యవస్థాపక & జాతీయ ఛైర్మన్**
**సమాచార హక్కు పరిరక్షణ సమితి, భారతదేశం**
**సెల్: 9963903139, 8886680004**



# సమాచార హక్కు పరిరక్షణ సమితి

**రిజిస్ట్రేషన్ నెం. 100/2016**

## సమాచార హక్కు చట్టం - సామాన్యుడి చుట్టం -అవినీతి అధికారులపై వజ్రాయుధం

**మిత్రులారా!**

సమాచార హక్కు చట్టాన్ని జాతీయ స్థాయిలో బలోపేతం చేయడానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆనవాయితిగా ప్రతి సంవత్సరము కరపత్రాన్ని ఆవిష్కరించిన శుభ సందర్భంగా ప్రజలందరికి శుభాబివందనాలు. మన భారత దేశ సమాజంలో సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో తిరుగులేని బ్రహ్మాస్త్రం.


ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అనేనానుడిది నిజం చేయాలంటే జాగృత జనవాహిని చేతిలో సమాచార హక్కు చట్టం అక్షరాల పాశుపతాస్త్రం ప్రజలు సమాచారాన్ని హక్కుగా ఒడిసి పట్టి ఓడుపుగా ప్రయోగించే నైపుణ్యాన్ని సంతరించుకునే విధంగా తయారుచేయడమే మన సమాచార హక్కు పరిరక్షణ సమితి బాధ్యత. ఈ సమాచారహక్కు అనే అస్త్రంతో, అవినీతిపరుల ఆట కట్టించేందుకు నడుం బిగిద్దాము. ప్రజాస్వామ్యంలో ప్రతిపౌరుడు తనకు కావలసిన ఏ సమాచారం పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది. సహ చట్టాన్ని గౌరవంగా ఆచరించడము వలన ప్రజాస్వామ్యం పరిరక్షించడమేకాక ఒక నిజమైన పార్లమెంట్‌ను మనకు ప్రసాదిస్తుంది. పౌరులకు ప్రభుత్వాఅధికారులకు మధ్య జరిగే పరస్పరభాగస్వామ్యం పరిరక్షించడమేకాక ఒక నిజమైన పార్లమెంట్‌ను మనకు ఏర్పడుతుంది. పౌరులకు, ప్రభుత్వ అధికారులకు మధ్య జరిగే పరస్పర భాగస్వామ్య చర్చలు అనేవి బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మిస్తుంది. అందువలన బలమైన, నిజమైన ప్రజాస్వామ్య మనుగడకు సమాచార హక్కు చట్టం ప్రపంచంలో ఒక ప్రతీకగా నిలుస్తుంది. గతంలో 1923 నాటి అధికారాల రహస్యాల చట్టాన్ని కదుపున దాయడము వలన అనేక అవినీతికర స్కాంలను చవిచూడుటము మనకు విధితమే. ప్రజలు అవినీతిని ఉపేక్షించిననాడు, పాలనాయంత్రాంగం క్రింది స్థాయి నుంచి ప్రధాన పాలనా వ్యవస్థ అంతా అవినీతి దశకంఠులకు నెలవవుతుంది. ఈ అవినీతిని పాలనాయంత్రాగం నుండి తరిమికొట్టాలంటే సామాన్యుడు సైతం ఉపయోగించే ఒకే ఒక ఆయుధం **సమాచార హక్కు చట్టం**.

ప్రతి సంవత్సరము, లక్షలకోట్ల రూపాయల మేర లంచాల మేత సాగును మనం చూస్తున్నాం. అన్ని సందర్భాలలో లంచాలు మనకు కన్పించకుండా వస్తురూపేన చేతులు మారే పద్ధతిని క్విడ్‌ప్రోక్రో ద్వారా బినామీ పేర్లతో కొత్త కొత్త అవతారాలు ఎత్తడం జరుగుతున్నది. అంటే ప్రభుత్వ అవినీతి ఎంతచట్టబద్ధంగా తయారైందో మనలో కొంత మందికి మాత్రమే అర్థమవుతుంది. ప్రజా స్వామ్యంలో సమాచార హక్కు చట్టం, సార్వభౌములైన ప్రజల చేతిలో ఒక అసలు సిసలు బలమైన దండం, ప్రజలు పాలకుల తప్పిదాలకు జవాబుదారి చేయాలి. అంటే సమాచార హక్కు పరిరక్షణ సమితిని బలోపేతం చేయాల్సిన తరుణం ఆసన్నమైనది. నిజమైన ప్రజాస్వామ్యం అంటే ప్రజల వలన, ప్రజలచేత, ప్రజల కొరకు పాటుపడినాడు ప్రజలే ప్రభువులుగా వెలుగొందుతారు. ప్రజల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా అధికార భాద్యతలను బదలాయించి క్రింది నుండి పై స్థాయిలలో పారదర్శక పాలన కొనసాగించాలి. ప్రస్తుత పాలనలోని పథకాలలో, కాని, లేద శాసన వ్యవస్థ చేసే ఏ చట్టం అయిన ప్రజలకోసమే అన్నప్పుడు కాని లేదా, నియమ నిబంధనాలు అమలుకైనా, ప్రజా ప్రయోజనాలే పంమావధి అయినప్పుడు ప్రభుత్వ పాలనలో ఈ దాపరికం ఉండకూడదు కదా! అందుకే పారదర్శక పాలనకై అవినీతి రూపుమాపాలంటే సమాచార హక్కు చట్టాన్ని గురిచూసి పెట్టాలి. కొన్ని దశాబ్ధాలుగా ఈ దాపరికమూ అవినీతికి చక్కని ఎరువుగా మారింది. ఈ దాపరికానికి విరుగుడుమందే పారదర్శకతా, జవాబుదారీతనం. అంటే అన్ని రకాల అవినీతి రూపాలకు విరుగుడు. సమాచార హక్కు చట్టం. ప్రజలు చైతన్యంకానట్లయితే నేరగాళ్ళు అవినీతిపరులు తమను ఎవరు గమినించడము లేదని పెట్రేగిపోయి అభినవ బకాసూరులుగా అవతారమెత్తడము ఖాయం. ప్రజలు, వీరిపై ఏమాత్రం ఉపేక్షంచినా తమ మనుగడకే ప్రమాదము వాటిల్లుతుందని తెలుసుకోవాలి. మన సమాచార హక్కు చట్టం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనే ఒక పట్టుపట్టే అస్త్రం. ప్రతి పౌరుడు అవినీతిరహిత పాలన తన జన్మహక్కుగా పరిగణించాలి. దీనిని సాధించడానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి కార్యకర్తలు కొదమ సింహ్మాలై ప్రతి ఒక్కరు జూలువిధించాలి.

గత 7 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి పరిమితమైన మన సమాచార హక్కు పరిరక్షణ సమితిని ఈ సంవత్సరం జాతీయ స్థాయికి సేవలను అందించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నందున ఇప్పటికే 5 రాష్ట్రాలలో మన సంస్థను విస్తృతపరచిన మన **జాతీయ ఛైర్మన్ డా॥ శ్రీ బొమ్మరబోయిన కేశవులు గారు** మార్చి 1వ తేదీన మన దేశ రాజదానిలో ప్రమాణ స్వీకారం చేయబోతున్నందున వారికి మన రాష్ట్ర కార్యకర్తల తరపున మా తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేయుచున్నాము.

**అవినీతిని అంతం చేసేది సమాచార హక్కు చట్టం**

**సామాన్యుడి చేతిలో సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధం**



# సమాచార హక్కు పరిరక్షణ సమితి, భారతదేశం

RIGHT TO INFORMATION

## తెలంగాణ రాష్ట్రం



**Regd. No. 100/2016**

**www.rtiactindia.info Twitter : Rti act shps India**

**Mail ID : rtiactshpsindia@gmail.com,**

# ఆహ్వానము

**సమాచార హక్కు చట్టం అవగాహనసదస్సు తేది 10-02-2023 శుక్రవారం**
**సమయం : ఉదయం 11 గం॥ల నుండి సా॥ 4-00 గం॥ల వరకు**
**స్థలం : బండమీది పరమేశ్వరి వ్యవసాయ క్షేత్రం,**
**బండమీది గూడెం, కనగల్లు మండలం**

**ఉదయం 9 గం॥లకు మన నల్లగొండలోని జాతీయ చైర్మన్ కార్యాలయం తిరుమలనగర్, వి.టి. కాలనీ నుండి ర్యాలి మొదలై బండమీదిగూడెం వరకు కొనసాగుతుంది.**

సభాధ్యక్షులు : **గౌ॥శ్రీ బండమీది అంజయ్య గారు,** రాష్ట్ర కన్వినర్, సమాచార హక్కు పరిరక్షణ సమితి

ముఖ్య అతిథులు : **గౌ॥శ్రీ గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి గారు,** విద్యుత్ శాఖ మాత్యులు, తెలంగాణ రాష్ట్రం

**జస్టిస్ డా॥ శ్రీ గుండా చంద్రయ్య గారు**
**Former Judge of High Court Joint States of A.P. & Telangana,**
**Chair Person Telangana State Human Rights Commission**

**గౌ॥ శ్రీ డా॥ బొమ్మరబోయిన కేశవులు గారు,**
వ్యవస్థాపక & జాతీయ ఛైర్మెన్, సమాచార హక్కు పరిరక్షణ సమితి, భారతదేశం

**గౌ॥శ్రీ తక్కెల్లపల్లి రవీందర్ రావు గారు,** శాసన మండలి సభ్యులు, తెలంగాణ రాష్ట్రం

విశిష్ట అతిథులు : **గౌ॥ శ్రీ కంచర్ల భూపాల్‌రెడ్డి గారు,** నల్లగొండ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్రం

**గౌ॥ డా॥ శ్రీ వర్రె వెంకటేశ్వర్లు గారు,** ఉభయ తెలుగు రాష్ట్రాల మాజీ సమాచార హక్కు చట్టం చీఫ్ కమీషనర్

**గౌ॥ డా॥ శ్రీ బండ ప్రకాశ్ గారు,** శాసన మండలి సభ్యులు, తెలంగాణ రాష్ట్రం

**గౌ॥ శ్రీ డా॥ జి. శంకర్ నాయక్ గారు,** కమీషనర్, RTI Act. తెలంగాణ రాష్ట్రం

**గౌ॥ శ్రీ టి. వినయ్ కృష్ణారెడ్డి,** IAS **గారు,** జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ నల్లగొండ జిల్లా

**గౌ॥ శ్రీమతి కె. అపూర్వారావు,** IPS **గారు,** సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నల్లగొండ జిల్లా

**గౌ॥ శ్రీమతి ఏచూరి శైలజ భాస్కర్ గారు,** ఐ.బి.సి. చానల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

ఆత్మీయ అతిథులు : **గౌ॥ శ్రీ దుశ్చర్ల సత్యనారాయణ గారు,** జలసాధన సమితి, వ్యవస్థాపక అధ్యక్షులు

**గౌ॥ శ్రీ డి.ఎల్. పాండు గారు,** ప్రభుత్వ న్యాయవాది, తెలంగాణ హైకోర్టు

**గౌ॥ శ్రీ వైద్యం వెంకటేశ్వర్లు గారు,** విద్యావేత్త మరియు జాతీయ Apex కమిటి కన్వీనర్

**గౌ॥ శ్రీ యం. జయ చంద్రారెడ్డి గారు,** RDO, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, నల్లగొండ డివిజన్

**గౌ॥ శ్రీ వి. నర్సింహ్మారెడ్డి గారు,** DSP, డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నల్లగొండ డివిజన్

**గౌ॥ శ్రీ పిట్టల రవీందర్ గారు,** సీనియర్ జర్నలిస్ట్

గౌరవ అతిథులు : **గౌ॥ శ్రీ గాదం ఉత్తరయ్య గారు,** SHPS జాతీయ కో-ఆర్డినేటర్, & Advocate

**గౌ॥ కుమారి కన్నెబోయిన ఉషారాణి గారు,** SHPS తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్,

**గౌ॥ శ్రీ డా॥ పి. ధర్మరాజు గారు,** SHPS కో-కన్వీనర్, తెలంగాణ రాష్ట్రం

**గౌ॥ శ్రీ డా॥ చేపూరి సతీష్ కుమార్ గారు,** SHPS కో-కన్వీనర్, తెలంగాణ రాష్ట్రం

**కుమారి కన్నెబోయిన ఉషారాణి**
ఆహ్వాన కమటి కన్వీనర్ మరియు రాష్ట్ర కో-ఆర్డినేటర్
సమాచార హక్కు పరిరక్షణ సమితి,
తెలంగాణ రాష్ట్రం